ఆంధ్రభూమి వినోదవార్షికసంచిక

ఆదివారం 17-12-1972

సీరియల్ నాటకం

'సర్వేజనాసుఖినోభవంతు'

సి. వి. ఆర్.

(గతవారం తరువాయి)

విష్ణు:- (లోనికి వచ్చి) మీ సూట్ కేస్ ఒకటి రైల్వే స్టేషనులో దొరికిందట...! నల్లా రాములు చూసి తెచ్చాడు.

గోవింద;- సూట్ కేస్ చిక్కిందా?... ఏదీ.

విష్ణు:- చిన్నారావుగారు లాక్కొని తెస్తున్నారు.

సింగ్:- సూట్ కేస్ ఏవిటి?

గోవింద:- రజాక్ అనే వొకడు, రాత్రి సూట్ కేస్‌ను దొంగలించుకు పోయాడు...! అది స్టేషనులో చిక్కిందట...!! చిన్నా ఏదీ.

చిన్నా:- (బరువు సూట్ కేస్‌ను మోసుకుంటూ వస్తూ) తెస్తున్నానన్నయా !!... బంగారు కడ్డీలు పెట్టావా? ఇంత బరువు వుందేవిటి అన్నయ్యా.

సింగ్:- మీ సూట్ కేసేనా...!!!

గోవింద:- యెస్! మైగాడ్!! వేకెన్ తాళం అలాగే వున్నది...!! ఇలా ఇవ్వు (అంటూ సూట్ కేస్‌ను తీసుకోబోతాడు... బరువుచేత చిన్నా క్రింద పడతాడు... చిన్నాతోపాటు; సూట్ కేస్ క్రింద పడుతుంది... సూట్ కేస్ నుంచి నోట్ల కట్టలు బయట పడ్డాయి...)

చిన్నా:- (తొర్రపడి సూట్ కేస్‌ను కావలించుకొంటూ) అమ్మ! బాబోయ్... నాయనోయ్... నాన్నమ్మోయ్ ... డబ్బు డబ్బు ...! నోట్లు ... నోట్లు ... అగిపోయిన నా ఆఖరి కాల్‌షీట్ పూర్తి చేస్తాను.

విశ్రీ:- శ్రీ రంగ రంగా...! గోవింద బాబుగారూ...! ఈ నోట్లు...

గోవింద:- అదే అలోచిస్తున్నా.

చిన్నా: మరే ఆలోచన పడ్డుఅన్నయ్యా! మన సినిమా హిట్ కాకపోతే నీ మీద ఒట్టు...

సింగ్:-(గోవిందరావుతో) ఈడబ్బంతా మీదేనా?

చిన్నా:- లేకుంటే మీదనుకొన్నారా? బాగుంది, బ్యాంకుల్లో బ్యాలెన్సు లేదని చెప్పాడు కానీ, బీరువాలో నోట్ల కట్టలు లేవని చెప్పాడా?

విశ్రీ:- చిన్నా బాబుగారూ. !! (అంటూ ప్రక్కకు తీసుక వెళ్తాడు).

సింగ్:- నా ప్రశ్నకు మీరు జవాబివ్వ లేదు—! ఈ డబ్బంతా మీదేనా.

గోవింద:- (చిరాకుగా) నాన్‌సెన్స్ అవును! ఆ డబ్బు నాదే—ఏం?

సింగ్:- (గంభీరంగా) అయితే, ఆ నోట్లు మీకెలా వచ్చాయో, మీరు స్టేట్ మెంట్ ఇవ్వాలి.

గోవింద:- (కోపంగా, సిగరెట్టు విసరికొట్టూ)... డామ్! నేను... నేను స్టేట్ మెంట్ ఇవ్వాల్నా.

చిన్నా:- (సింగ్‌తో) అదేవిటండీ! మా అన్నయ్య గారిని అలా దబాయిస్తున్నారు. అన్నయ్యేమన్నా సినిమా స్టార్ అనుకొన్నారా—! అర్థమైన ప్రశ్నలు వేసి, పీకికి ఊర్పడానికి... మా అన్నయ్య సినలైన ప్రజా నాయకుడు...!! అందులో పైనున్న వాళ్లంతా మా అన్నయ్య క్రింద వున్నారు.

గోవింద: (చిన్నాపై చేయిచేసుకొంటూ) వెళ్ళు...!! (చిన్నా వెళ్లాడు)

సింగ్: ఆదేశ పడకండి...!!! ఇంత డబ్బును...?

గోవింద:- హైదరాబాద్‌లో బిజినెస్ పెట్టబోతున్నాను... అందుకే ఈ డబ్బుతో వెళ్ళాలనుకొన్నాను...!!! కానీ మీ వలన అనవసరంగా నా ప్రయాణాన్ని మానుకోవలసి వచ్చింది.

సింగ్:- బయామ్ సారీ ఫర్ ఇన్‌కన్వీనియెన్సింగ్ యు! క్షమాపణ కోరుకొంటున్నాను... హైదరాబాద్‌లో బిజినెస్ పెట్టబోతున్నారంటున్నారు. మీరు ఒక్కరేనా—! మరెవరైనా హర్టనర్స్ వున్నారా?

గోవింద:- నేనూ ... రంగారావు, మేమిద్దరం కలిసి లక్సరీ హోటల్ నొకదాన్ని కట్టబోతున్నాం...! అందుకే ఈ డబ్బును తీసుకపోతున్నాను. (అంటూ సూట్ కేస్ తీసుకోబోతాడు)

సింగ్:- ఆగండి...(అంటూ, గోవిందరావును సూటిగా చూస్తూ)! ఈ సూట్ కేస్‌లో క్రింద నోట్లన్నీ, దొంగ నోట్లని, మీకు బాగానే తెలుసుననుకొంటాను.

గోవింద:- (ఆశ్చర్యపోతూ) నేను... దొంగ నోట్లా...! నీవు ఎవరితో మాట్లాడుతున్నావో తెలుసునా?

విశ్రీ:- ఏవిటీ! దొంగ నోట్లా ...!! ప్రజాబంధు గోవిందం బాబుగారు ఏవిటి? దొంగ నోట్లేమిటి...!! ఇదంతా ఆ రజాక్‌ను కూడగట్టుకొని, నీకు ప్రత్యక్షలు చేసిన కుట్ర...! రేపు మీద మీదట పార్టీ తరపున ఎలక్షన్స్‌లో నిలబడుతున్నారు అందుకై ఎవరో చేసిన పన్నాగమిది సార్...!! నేను నమ్మను...!!!

సింగ్: మీరు నమ్మినా నమ్మకపోయినా, అవి దొంగ నోట్లు!!!

విశ్రీ:- గోవిందం బాబుగారు చాలా పెద్దవారు సార్...! ఎన్నో విరాళాలు ఇచ్చేదాతలు...! అందులో లక్షాధికారి...! అందులో ప్రభుత్వంలో ఎంతో పలుకుబడి వుంది.

సింగ్:- దొంగ నోట్ల రాకెట్ చేయగల సమర్థులు పెద్దవారే...!! ఎవరైతేనేం ఐ డోంట్ కేర్ చట్టం చట్టమే.

చిన్నా: మా అన్నయ్య ఒకర్ని పట్టిస్తే ఏం లాభం సార్! మా అన్నయ్య బాబయ్యల్లాంటి ప్రజాబంధు నాయకులు దేశంలో ఎందరో వున్నారు. వారందరినీ పట్టడానికి మీరు కాదుకదా...!! మిమ్మల్ని మీ చట్టాన్ని వారు తుంగదొక్కి చుట్టి చేతి క్రింద పెట్టుకొంటారు...! కావాలంటే మీ చట్టాన్ని కూడా మార్చి పైన ఇలా ఇవ్వు...!! లేకుంటే కాల్చి పారేస్తాను.

సింగ్:- సారీ... !!

గోవింద: ఇవ్వవు...? (అంటూ రివాల్వర్ తీసి, రజాక్‌కు గురి చూస్తాడు. గోవిందరావు రివాల్వర్ తీయగానే, మూలవుండి అంతా గమనిస్తున్న రంగారావు రివాల్వర్ తీసి "మిస్టర్ గోవిందరావ్" అంటాడు.)

గోవింద:- (వెనక్కు తిరిగి) రంగారావు చేతిలో రివాల్వర్ చూసి)... రంగారావ్...!! నీ...నీవే...!!

సింగ్:- వారు రంగారావు సి. బి. బి. ఆఫీసర్...!!!... హోం మినిస్టరు కావమరదినని చెప్పుకొని, ఈ కోటలో పాగా వేశారు...!

రంగా:- (సిగరెట్టుముట్టిస్తూ) ఐయామ్ వెరీ సారీ గోవిందరావు గారు (రజాక్‌ను చూపిస్తూ) హీ ఈజ్ మధుసూదన్ మీ రహస్యాలన్నీ, అతని దగ్గరున్న టేప్ రికార్డరులో భద్రంగా ముద్రితమైవున్నాయి. వినిపించమంటారా...?... మిస్టర్ మధుసూదన్, చక్రనారా రెడ్డి ఇంట చుట్టూ హోటళ్లు కావలా వుంటాను...! ఆ ఇంటి చెనుకనే, దిగుడు బావిలో ప్రింటింగ్ మిషను ఉన్నది...! యు కెన్ గో చేర్.

మధు:- యస్ సార్. (అటు వెళ్లాడు)

గోవింద:- (గంభీరంగా) ఊ...అంతా పకడ్ బందీగానే వున్నదన్న మాట...! గుడ్ (తాపీగా సిగరెట్టు ముట్టిస్తూ) చూడు రంగారావ్...! నేనూ పకడ్ బందీగానే వున్నాను...! నీవు జేస్తే ఋజువు చేయలేవు... (లోనికి తిరిగి "ఛాయ" అంటూ పిలుస్తాడు. ఛాయ తలవంచుకొని, నమ్రతతో వస్తూంది)

గోవింద:- (ఛాయను చూపిస్తూ)... ఈ అమ్మాయి ఎవరో నీకు బాగా తెలుసుననుకొంటాను...

రంగా:- తెలుసు...! చంపబద్ధ మీరెండోతమ్ముడు శంకర్‌రావు కూతురు... అసలుపేరు సీత... ఇంకా వివరాలు కావాల్నా?

గోవింద:- కానీ నీ అసలు రంగు నా చెతుల్లోవుంది...! రంగారావ్ నీవు ఈ ఛాయను ఆ దినం త్యాగరాయ ప్రైకంలో పైగడిలో బలవంతపరిస్తుండగా తీసిన ఫోటోలు నాదగ్గర భద్రంగా వున్నాయి...! రేపు ప్రెస్టిటులోగా మా విప్లవం 'జనమోహ'లో ఫ్రంట్ పేజి హోలోతో సహా నీ కామాయణం!, ప్రచురితమౌతుంది...

రంగా:- థాంక్స్! మీరెంతో శ్రమపడ్డారుకానీ సీత ఎవరో కాదు.నారాపోయే భార్యఆ దినం త్యాగరాయ ప్రైకం బలత్కారం అంతా నిన్ను నమ్మించేందుకు ఆడిన నాటకం.

గోవింద:- అబ్బస్! అంతా కల్పనా.

రంగా:- అవును. హైదరాబాద్‌లోనే, ఓ

(మిగతా ౪ వ పేజీలో)

"ఆరవ నెంబరు బెడ్"

టి. సాయినాథ్:—

ఉదయం పది గంటలయింది. పేషెంట్ల మూలుగులతో, వారి తాలూకు బంధువులతో నిండి ఉన్న జనరల్ వార్డంతా చాలా హడావిడిగా ఉంది.

ఆ వార్డు నర్స్ తొందరగా వచ్చి ఏడవ నెంబర్ బెడ్‌మీద తెల్లటి ధుప్పటి పరచి వెళ్ళిపోయింది మళ్ళీ.

'ఎవరో కొత్త పేషెంటు వస్తున్నది. కాబోలు'-తతిమ్మా బెడ్స్‌మీద పడుకుని ఉన్న పేషెంట్లు అనుకున్నారు.

"విన్నావా?" ఆరవ నెంబర్ బెడ్ ఏడవ నెంబరుని పలకరించింది నెమ్మదిగా. ఒక గంట క్రితమే ఆ బెడ్‌ఖాళీ అయింది. సాధారణంగా ఆ బెడ్‌మీదికి వచ్చిన ఎంత గడ్డురోగి అయినా ఆ నెంబరు మహత్యమో లేక వాళ్ళకింకా దూడుమీద నూనలుండో మరీ, తమ రోగాన్ని తగ్గించుకుని. నిదానంగా వెళ్ళిపోతారు, నవ్వుతూ మరీ... అదంతా తన కడుపుపలనే అని నెంబర్ ఆరుకి మహాగర్వం, అతిశయమూను.

"ఆఁవిన్నాను". నీరసంగా జవాబిచ్చింది ఏడవ నెంబర్!

"పాపం, ఆ నిర్భాగ్యురాలు ఎవరో" సానుభూతిగా నిట్టూర్చిన ఆరు. ఇంకా ఏదో చెప్పబోయింది. కానీ, దాని మాటకి అడ్డుపడ్డూ, "ఉష్, ఊరుకో. ఎవరో వస్తున్నారు! అని వారించింది నెంబర్ ఏడు.

పూర్తి స్పృహ కోల్పోయిన ఓ ఆరాధ్యాన్ని స్ట్రెచర్‌మీద తీసుకువచ్చి నెమ్మదిగా' పడిలంగా నెంబర్ ఏడు బెడ్‌మీద చేర్చాడు నర్సులు. డాక్టర్లు, నర్సులు ఆ బెడ్‌చుట్టూ చేరి కాస్సేపు హడావిడి చేశారు. ఒకగంట తరవాత ఆ పేషెంటుని ఆ వార్డు నర్స్ చేతిలోపెట్టి, తీసుకోవలసిన జాగ్రత్తలు చెప్పి తమ దారిన వాళ్ళు వెళ్ళిపోయారు.

అంతవరకు టక్కుటిక్కుమంటూ ఎదురు చూస్తున్న ఆమె తాలూకు మనుష్యులు ఒక వయస్సు చెల్లినామె, యువతరం దాటుతున్న ఒక వ్యక్తి, ఇద్దరు పనివాళ్ళు ఆ బెడ్ చుట్టూ రాకమ్మరున్నారు. వాళ్ళు చూపుల్లో భయం, మనసుల్లో ఆవేదన ఆర్తత. వాటి తాలూకు వేడి నిట్టూర్పులతో దిగులుగా, దీనంగా చూశారు రోగివైపు.

మునలామె నర్స్‌ని చూస్తూ ఆదుర్దాగా అడిగింది: "ఏమన్నారు డాక్టరుగారు ఏవ్వటికి వ్యవహ వస్తుందన్నారు?"

"నీకు చెప్పాలా" అన్నట్లు నిర్లక్ష్యంగా చూసిన నర్స్ పెరకిగా జవాబిచ్చింది, "నిమిషాల మీద తగ్గిపోవడానికిదేమైనా గోటితో గిల్లే పొర్కు అనుకున్నావా" అని. తన పెర్కంతా నడకలో చూపిస్తూ విసుగ్గా వెళ్ళిపోయే నర్సువైపు గుడ్లు పిడిచిపెట్టి చూడటం మినహా ఏమీ చేయలేకపోయింది వృద్ధురాలు.

"అంత తేలిగ్గా జవాబిస్తే ఇంకేం? ఎక్కడలేని దెంపరితనము వాళ్ళ దగ్గరే ఉంది". ఆ పక్క బెడ్‌మీది పేషెంటు సానుభూతిగా అని "ఏమిటి నుస్తీ" ఈ ఊరేనా, పొరుగూరా? అని అడిగింది. సంతాపణ పొడిగిస్తూ.

"నేను డాక్టరుగారి దగ్గరికి వెళ్లి వస్తాను" అని వెళ్లిపోయారతను.

"మీ అల్లుడా?"

కాదన్నట్లు తల అడ్డంగా ఊపిందామె. "అల్లుడూకాదు, ఈమె కోడలూకాదు. మా పక్కింటిలో ఉంటున్నారు. పొద్దుటి వరకు బాగానే ఉండమ్మా. ఇంతలోనే ఇలా ముంచుకు వచ్చింది. ఏమిటో మాయదారి జబ్బులు!" దీర్ఘంగా నిట్టూర్చిందామె. నెంబరు ఏడు పేషెంటు కొద్దిగా కదిలింది. ఆ అర్ధ చైతన్యావస్థలోనే ఇంత పసరు వాంతి చేసుకుంది. అది చూసి పడుగెత్తుకు

కథానిక

వచ్చిన నర్సు ఆమె వాంతి చేసుకున్న దగ్గర శుభ్రంచేసి డాక్టరుకోసం పరుగెత్తింది మళ్ళీ.

'ఏమైనా మింగింది కాబోలు... అనుమానాస్పదంగా చూసింది మరో పేషెంటు.

వృద్ధురాలు అటూ ఇటూ చూసి గొంతు తగ్గించి, బాగా కనిపెట్టావమ్మా. మొగుడి మీద కోపంతో ఏదో మింగిందట. అదే కొంపదీసింది. ఇలా ఈ పిల్లల్ని చూడండి వీళ్ళని చూసుకునైనా ఓరిమి పట్టవద్దూ? తనపోతే రేపిపాటికి మరో పెళ్ళాన్ని తెచ్చుకుంటాడు మగవాడు. కానీ ఈ పిల్లలకు తల్లిప్రేమ వస్తుందా? అమ్మా! తప్పుగా లోచేసన్నా ఎందుకురాలేదో?" గబగబా చెప్పేసి మనసులో సుష్టతిరిగే బాధను తాస్తగ్గించుకుందామె.

'అయ్యో. అలాగా!' అన్నట్లుగా రోగి వైపు సానుభూతిగా చూశారు రోగులు.

"ఆడవాళ్ళు సాధారణంగా అంత సాహసం చేయరు. ఈవిధ చేసిందంటే, అందుకేదో బలమైన కారణమే ఉండవచ్చు! ప్రతుకుమీద ఎంతో విరక్తి పెట్టుకుంటేనే గాని ప్రాణానికి తెగించరు. ఆడవాళ్ళు". ఒక్కామె వ్యాఖ్యానించింది.

తన అనుభవంలో జరిగిన, చూసిన చావుల రకాల గురించి మరో పేషెంటు దీర్ఘంగా చెప్పుకు వచ్చింది.

"ఉష్...ఊరుకోండమ్మా. ఇది హాస్పిటల్‌గాని, ఇల్లుకాదు లౌడలౌడ వాగడానికి!" వారించిందో నర్స్ చిరాగ్గా చూస్తూ.

అతను వచ్చాడు "ఈ మందులు అర్జంటుగా తీసుకురావాలట! నేను వెళతున్నా. మరి మీరు..." నసుగుతూ ఆగి ఆమె మొహంలోకి చూశాడు నిశితంగా.

"అమ్మాయి నిలా వదిలి నేను మాతం ఎలా వెళతాను బాబు? మీ అమ్మకో, అత్తకో వెంటనే బయలుదేరమ్మని వెళ్లి గాని ఇవ్వు! అంతవరకు నేను కని పెట్టుకుంటాలే అంది వృద్ధురాలు.

అతను వెళతూ ఆ పిల్లను కూడా తీసుకువెళ్లిపోయాడు.

సీరియస్‌కేసని డాక్టర్లు అదేపాదపడ వచ్చిచూస్తూనే ఉన్నారు. ఆరోజంతా ఆ రోగి అర్ధచైతన్యావస్థలో అలాగేపడిఉంది.

ఆమరునాడు విజిటర్స్‌టైములో ఒక ముసలామె ఏడ్పులు పెడబొబ్బలతో గాలి దుమారంలావచ్చి ఏడవనెంబర్ బెడ్‌పేషెంటని వాటేసుకుంది.

"నిన్నా కసాయివాడికిచ్చి నీ గొంతు కోశాను, తల్లీ నీమూలెళ్ళ జీవితాన్ని నాశనంచేశాను! నేనుతల్లినికాదు, రాక్షసినిః అని నెత్తీనోరూ బాదుకుంటూపేచ్చె అప్పుడు రాలిని ఆపడం ఎవరికీ సాధ్యంకాలేదు.

"నీకూతురికి వచ్చిన ఆపదేమీలేదు, ఊరుకో అని నర్సులు బ్రతిమాలినా వినకే "ఎప్పుడో ఇలాగే నాకడుపుకాల్చివెళ్ళిపోతుందమ్మా! వాడు నీమొగుడుకాదు! నీ పాలిటియమదూతు! బంగారంలాంటి పిల్లను ఏబుకోవడం చాతగానిచవట, నన్నా సి వెధవ!" ఈ ధోరణిలో తిట్టడంతకం వల్లిస్తూ ముక్కుచీదేస్తుంటే తతిమ్మా పేషెంట్లు దిమ్మరపోయి చూడటం మినహా మరేమీ అనలేకపోయారు. ఒకరు, ఇద్దరు పేషెంట్లు 'మరికన్నమమకారం, కడుపుతీపి అలాగేవుంటుంది' అనుకున్నారు. ఆర్ద్రతనింపుకున్న అంతరాత్మలతో.

గంట, గంటన్నర తరువాత ఆమె ఏడ్పుదానంతటదే తగ్గుముఖం పట్టింది. ఆమె ధోరణి మారింది. తన కూతురిమంచి స్వభావాన్ని పొగిడింది. అల్లుడి చెడు ప్రవర్తనంతా ఎకరుపెట్టి దుమ్మెత్తిపోసింది

ఆ సాయంత్రం

"ఆరవ నెంబర్ బెడ్"

(శివ పేజీ తరువాయి)

నర్సులు మందలించినా లెక్క చేయలేదు పద్మ.

ఆ అమ్మాయిని చూస్తూంటే తతిమ్మా వారికి ముచ్చటగానూ వుంది. తపనతంలో తారిపోయిన మధురక్షణాలు, పాలపొంగులాంటి యౌవనం గుర్తురాసాగాయి కూడా. మైమువది అయింది. పద్మ భర్త ప్లాస్టిక్ బాస్కెట్ నిండా ఇన్ని పళ్లు, ఇన్నిమానస పత్రికలతో వచ్చాడు. భార్య దగ్గిరగా కూర్చుని ఎన్నో కబుర్లు చెప్పాడు. పద్మ అలకసడిస్తే కాస్త్రే పు [బతమాలాడు; కవ్వించాడు; నవ్వించాడు.

సాయంత్రం వస్తానని చెప్పి వెళ్లిపోయాడు. అతన్ని అటువేళ్లనిచ్చి తన దగ్గిరున్న పళ్లన్నీతలో రెండు లొప్పున పంచిపెట్టేసింది. పద్మ.

"అయ్యో, పిచ్చి పిల్లా!" ఆశ్చర్యంగా బుగ్గలు నొక్కుకుంది మునలామె.

'ఎక్కడో వెంగలిదానిలా ఉంది. మనసులో అనుకోపడమేగాక ఆ అమ్మాయితోనే అనేసింది. దనువ్వగా. "అలాగా పంచిపెట్టుకుంటారా? ఆ నక అమ్మాయి వస్తే కోప్పడదూ"?

"ఉహూ ఇంకా సంతోషిస్తాడు. నేను సంతోషంగా, సరదాగా ఉంటవమే ఆయనకు కావాలి." అలా అంటున్నప్పుడు ఆ అమ్మాయి కళ్ళు గర్వంగా మెరిశాయి. ఆ కళ్లలోని మెరుపుని గుర్తించిన ఏడవ నెంబర్ పేషెంటుకి ఎక్కడలేని ఈర్ష్యా పుట్టుకు వచ్చింది. ఆవికత పొద్దుస్సాకి కాస్త తెలివ వచ్చింది. ఈ పూట ఇంకా బాగా కోలుకుంది. తల్లిని, పిల్లల్ని గుర్తుపట్టింది. భర్తని చూసి మొహం మరోదిక్కుకి తిప్పేసింది కూడా. తల్లి పదే పదే "కాఫీ తాగుతావా? ఓవల్టిన్ కలిపివ్వనా? కొట్ట తెప్పించనా?" అని అడుగుతూంటే చిరాకు పడింది.

"తిండి తినక చస్తావేమే!" అని తల్లి కసురుకుంటే, "చావడానికి కూడా నాకు స్వతంత్రంలేదా" అని మండి పడింది, ఆ విసురు ఈ విసురు అంతా తల్లిమీద చూపెడుతూ.

"చచ్చి సాధించేదేమిటి? బ్రతికి సాధించాలిగాని, నవ్వుతూ మందలించింది పద్మ.

"పిల్లల్ని చూసైనా బ్రతకాలమ్మాయీ" మరో పేషెంటు కలగజేసుకుని చనువుగా అంది.

"తల్లి చస్తూ పిల్లలకి మేత పెడుతుందా" విరక్తిగా గొణిగిందామె.

మరోరోజు గతంలోకి జారిపోయింది. ఇంకా రెండురోజులు చూశాక ఆపరేషన్ చేస్తారన్నమాట విని ఆంతర్గతంగా వణికిపోయింది పద్మ. ఆఅమ్మాయి వదనంలో తొంగిచూసే ఆవేదనా చిహ్నాలను చదివిన ఏడవ నెంబర్ పేషెంటు తృప్తిగా నవ్వుకుంది. ఎందుకో?

బహుశా తనకు దూరమైన సంతోషాన్ని ఇతరులలో చూసి ఆమె భరించలేదేమో?

ఆ మరునాడు భర్తరాకుండా పిల్లలు మాత్రంవచ్చారు. ఆపిల్లలిద్దరికి చెరో ద్రాక్ష గుత్తి చేతిలో పెట్టిన పద్మ చిన్నపిల్లను దగ్గిరికి లాక్కుని చటుక్కున ముద్దుపెట్టుకుంది. "పీ . పాడు ఎంగిలి." చీదరించుకుంటూ బుగ్గతుడుచుకుందాపిల్ల.

"ఏం మీఅమ్మా, నాన్నముద్దుపెట్టరా?" నవ్వింది పద్మ

"నాన్నగారు పనమ్మాయిని ముద్దుపెట్టుకుంటారుగాని నన్ను పెట్టుకోరు." అమాయకంగా అందాపాప. ఆ మాటకి అంతా కినుక్కున నవ్వేశారు. ఆ మె మాత్రం మొహం ముడుచుకుంది అవమానభారంతో.

అలా ఎందు కడిగినా అని పద్మ ఆ తరువాత చాలా బాధపడింది. వాళ్ళిద్దరికీ ఈరోజుకాస్త స్నేహం పెరిగింది. ఆవిడపేరు రాజేశ్వరి అని, ఇద్దరు పిల్లలని భర్త ఒక చిన్న ఆఫీసులో పెద్ద ఉద్యోగి అని తెలుసుకుంది పద్మ. ఆ సాయంత్రం వరకు వాళ్లమధ్య మాటలు దొర్లుతూనే ఉన్నాయి.

"రేపే నన్ను డిశ్చార్జి చేస్తారట" బరువుగా నిట్టూరుస్తూ చెప్పింది రాజేశ్వరి.

"రేపే నాకు ఆపరేషన్ చేస్తారుట", మ్లానవదనంతో అంది పద్మ. "నాకెందుకో భయంగా వుందండి. మళ్ళి మిమ్మల్ని ఇలా చూస్తానో లేదో అని సందేహంగా కూడా ఉంది. నన్ను చూడందే క్షణం ఉండలేరు మావారు. ఇప్పుడెలా ఉంటున్నారో గాని...? చీటికి మాటికి చిన్న పిల్లాడిలా అలిగి కూర్చునేవారు. "ఈ ఉద్యోగంలేక పోతే ఎన్నాళ్లు నీవిదుటే—తిష్టవేసి నిన్ను కాల్చుకుతినే వాడినేగాని పాడు ఉద్యోగం, అని ఆఫీసుకి వెళుతూ తెగబాధపడి పోయేవారు". తన సంసారపు ముచ్చట్లను చెబుతూ కూర్చుంది పద్మ. తనంటే భర్తకి ఎంతప్రేమో వర్ణించలేదట. సాయంత్రం కాగానే సినిమాకో, షికారుకో వెళ్లేవారట! లేదా ఒక దగ్గిర కూర్చుని సరదాగా కబుర్లు చెప్పుకునేవారట! అంతకంతకి ఆమె కంఠం ఉత్సాహంతో పుంజుకుంటున్నది.

"అందమైన భర్త, బాగా చదువుకున్నవాడు, సంస్కారి, ఉద్యోగస్థుడు, అన్నిటికి మించి భార్యను ప్రేమాభిమానాలతో చూసుకుంటున్నటువటి భర్తలభించడంకంటె ఇక ఆడది కోరుకోవలసింది ఏమిటి? అర్ధనిమీలిత నేత్రాలతో పుత్తుగా నవ్వుతూ ప్రశ్నించింది పద్మ రాజేశ్వరిని.

"అంతకంటే అదృష్టం ఏమిటి?" నిట్టూర్పుని అణుచుకొంటూ మనసులో బాధగా మూలిగింది రాజేశ్వరి. కన్నె వయసులో పాలపొంగులాంటి వయోనోద్రేకంతో తనూ అలాంటి భర్తకోసమే కలవరించిపోయింది కాని ఏమి తన కలలు? అన్నీ కల్లలై పోయాయి, బాధగ కణతలు నొక్కుకుంటామె.

'నాఅదృష్టంచూసినా కేగర్వంగాఉంటుంది. కాని ఒక్కొక్కసారిభయంకరమైన ఆలోచనలు నన్ను చిలువెల్లాపజికిపోయేలా చేస్తాయి. జీవితం సీదిబుతగ పంటిదని, అది ఎప్పుడో ఒకప్పుడు పేలిపోక తప్పదని, అటు వంటప్పుడు ఊరించే యీ బ్రతుకు కూడా ఎప్పుడో ముగిసిపోక తప్పదు కదా అని నాకు దిగులు" గొంతు తగ్గించి చెప్పే ఆ అమ్మాయి మాటలకు నవ్వు, జాలి కూడా వచ్చాయి. రాజేశ్వరికి, ఒక్కొక్కరికి బ్రతుకుపై ఎంత ఆశో అని. ఏదో ఒకటి అనాలికదా అన్నట్లు "ఎప్పుడో ఒకప్పుడు ఈ దేహాలు శిథిలమవక తప్పవు కదా?" అంది విరక్తిగా నవ్వుతూ.

"అలా అని ఇప్పటినుంచే చావుకోసం రిజర్వు చేయించుకోమంటారా? నాకైతే ఇప్పుడే చావాలని లేదండి. మా పెళ్లయి ఇది మూడో సంవత్సరం అయినా నిన్నో మొన్నో, అయిన్నట్టు ఆనంద రసాన్ని తూతితో మా జీవన నౌక సాగిపోతూనే ఉంది. కాని ఒక్కొక్కసారి నామనసే శంకిస్తుంటుంది. ఇంత ప్రేమగా చూసుకునే తయన లేవు నేనెప్పుడైనా చనిపోతే నాకోసం విచ్చవ్రాలైపోవడం ఖాయం అనిపిస్తుంది." పద్మ చెప్పడం ఆపి నుదుటిమీద పట్టిన స్వేదబిందువులను పమిటచెంగుతో అద్దుకుంది.

ఆమె మాటికి అడుపడుతూ "ఏమీకారు నిషేపంగా ఉంటారు. పైగా, ఆ దుఃఖ చ్ఛాయలు పోకుండానే రెండవసారి పెళ్ళి కొడుకు వేషంతో మరో ఆడదాని గొంతు కోయడానికి సిద్ధమౌతారుకూడా." బిగ్గరగా అరిచి చెప్పాలనిపించింది రాజేశ్వరికి. కాని అమాయికంగా నవ్వుతూ, తుళ్ళుతూ తిరిగే ఆ అమ్మాయిముందు అంత పచ్చి నిజాన్ని వెలిగక్కడానికి ఆమె మనసు జంకింది.

తన వైవాహిక జీవితాన్ని గురించి, అభిప్రాయభేదాలతో, అతకని మనసులతో అబద్ధంగా బ్రతికే తమ సంసారం గుర్తు చేసుకుంటుంటే అంతకంతకి ఆమెగుండెల్లో బరువు పెరిగి పోసాగింది. నాడీ ఓ బ్రతుకేనా? ఎందుకు వచ్చిన బ్రతుకు? ఎవరి కోసం ఈ బ్రతుకు? ఆశలుతీరని,చంపుకోలేని అబద్ధపు బ్రతుకు ఇంకా ఎంతకాలమో ఈ బరువు బ్రతుకు? బాధగా, విరక్తిగా, బరువుగా, నిట్టూర్చింది రాజేశ్వరి.

"ఏమిటి, అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నారు మా బావగారి గురించేనా?" నవ్వేవదనంతో చనువుగా అంది పద్మ.

"ఊఁ"సంభాషణ పొడిగించడం ఇష్టం లేనట్లు పొడిగా జవాబిచ్చిందామె.

"ఏమిటమ్మా కబుర్లు అర్ధరాత్రి వరకు? అవతల పేషెంటు పడుకోవాలా వద్దా?... కసురుకుంది ఒక నర్సు వచ్చి.

"నిద్రరావడంలేదు మరి.....కిలకిలా నవ్వింది పద్మ. హఠాత్తుగా ఆకాశం మెరిసినట్లు బుద్దెడు మల్లెహూలు గుమ్మరించినట్లు అనిపించింది రాజేశ్వరికి. ఒక్క అందం ఉంటేనే చాలదు, నేర్పుగా మాట్లాడడం, మురిపెంగా మురిపించడం కూడా అందంలో ఒక భాగమే.

"ఈ వయసులో తనుకూడా ఇలాగే అందంగా, బొద్దుగా ఉండి చాలా హుషారుగా తిరిగేది. ఇప్పుడా అందమంతా ఏమైపోయిందో? ఇద్దరు పిల్లలు పుట్టేసరికి మనలిరూపు వచ్చేసింది. జుట్టు పలచబడింది. నడుం వంగింది. శరీర లావణ్యమంతా కరిగిపోయింది. అయినా తనకింకా ఇరవై ఆరేళ్ళన్నా నిండలేదు. అప్పుడే బ్రతుకు మీద నిరాశా, విరక్తి పేరుకుపోయాయి. తనని తనే ద్వేషించుకునే స్థితికి వచ్చిందిప్పుడు. ఇలా ఎందుకు జరుగుతున్నదో?" ఆలోచిస్తున్నరాజేశ్వరిని ఒకటి రెండుసార్లు పలకరించి జవాబు రాకపోయేసరికి, "అప్పుడే నిద్రా?" అని అవలిస్తూ తనూ కళ్ళుమూసుకుంది పద్మ.

మరునాడు పొదుటే హెడ్‌నర్స్ వచ్చి "ఏమీ తీసుకోకండి. ఒంటిమీద నగలు కూడా ఉండకూడదు" అని వార్నింగిచ్చి హడావిడిగా వెళ్ళిపోయింది.

అందరివైపు దిగులుగాచూసింది పద్మ. "భయపడకుండా ధైర్యంగాఉండండి" అన్నట్లు చూసింది రాజేశ్వరి. రాజేశ్వరి తల్లి అప్పుడే తమ సామాన్లు సంచుల్లోకి చేరుస్తున్నది.

"ఈపూటవెళ్లిపోతున్నారుకాబోలుఇంటి వెళ్ళగానే మమ్మల్నంతా మరచిపోతారు-ఇల్లు, సంసారం, పిల్లల తాపత్రయంలో పడి" నవ్వడానికి ప్రయత్నిస్తూ అంది పద్మ.

"ఎవరిని మరచిపోయినా మి మ్మల్ని మరచిపోలేను. "హాస్పిటల్లో ఒక అందమైన అల్లరి అమ్మాయితో స్నేహం కలిసింది కదా, ఇప్పుడు ఆ అమ్మాయి ఏం చేస్తూ ఉంటుంది? భర్తతో చిలిపి కబుర్లు పెట్టుకుని ఆనందిస్తుంటుందో, ఆఫీసుకు వెళ్లిన భర్తను తలుచుకుంటూవిరహగీతాలు పాడుకుంటూ ఉంటుందో అని ఆలోచిస్తూంటాను"

"పోండి" విడియంగా నవ్వింది పద్మ. "వెళ్లిపోతున్నానుగా మళ్లీ ఈ పాతజీవితంలోకే అనుమానాలు, అర్థరహితమైన సంఘర్షణలతో మనసంతా చికాగ్గా, ఆశాంతిగా కొట్టుమిట్టాడుతూంటే, "ఈ బతుకిక్కింతం ఎప్పుడా", అని అడుగడుక్కి నిరీక్షిస్తూ భయంగా, బరువుగా, బాధగా జీవించడమే . .. "గాఢంగా విశ్వసించింది రాజేశ్వరి.

ఇద్దరునర్సులువచ్చారు పద్మను తీసుకు వెళ్ళడానికి"వెళుతున్నా"రాజేశ్వరి చేతుల్ని పట్టుకుని కదుపుతూ చెప్పింది పద్మ.

"మీకు ఆపరేషన్ అయి మీరు యథాప్రకారం నవ్వుతూ నన్ను 'వెళ్ళిరండి' అనేవరకు మీకోసం ఇక్కడే నిరీక్షిస్తూ ఉంటాను." గుమ్మంవరకూవెళ్ళి సాగనంపి వచ్చింది రాజేశ్వరి.

"కలివిడైనపిల్ల." రాజేశ్వరి తల్లి పద్మనుచూస్తూ అంది. అవునన్నట్లు అంతా తలలు వంకించారు.

సెకన్లు నిమిషాల్లా, నిమిషాలు గంటలుగా జరిగిపోయాయి. ఇంకా పద్మని అపరేషన్ థియేటర్ నుంచి తీసుకురాలేదు. అందరూ, ముఖ్యంగా రాజేశ్వరి,ఆత్రుతగా ఆందోళనగా ఎదురుచూస్తున్నది. 'అప్పుడే రెండు గంటలు పూర్తిఅయ్యాయి. ఇంకా తీసుకురాలేదేం' అని మనసులో మధనపడుతూ. ఒకరూ, ఇద్దరు నర్సులు అటుగా వచ్చినా, పద్మని గురించి అడగటానికి ఎవరికీ గుండెదైర్యం చాలడంలేదు, ఏం కబురు వినవలిసి వస్తుందో అని పైగా, వాళ్ళు చాలా హడావిడిగా గంభీర వదనాలతో తిరుగుతున్నారుకూడా. ఇంతలో పద్మ భర్తే వచ్చాడు అక్కడికి. అతని వదనంలోకి తీక్షణంగా చూసిన రాజేశ్వరి అంతర్గతంగానే వణికిపోయింది. 'భగవాన్! అలా జరగకూడదు. ఆ ప్రేమమూర్తి, నిర్మల మనసుగల ఆ పవిత్ర హృదయిని పది కాలాలపాటు నవ్వులపువ్వులువిరుస్తూ సుఖంగా బ్రతకాలి.' గొణుక్కుంది శంకిత హృదయంతో.

అతనికళ్ళు ఎర్రగా భయంకరంగా ఉబ్బిఉన్నాయి. తలంతా చిరదరవందరగా రేగిపోయిఉంది. అతను వాళ్ల తాలూకు వస్తువులన్నీ ఒక దగ్గిర చేస్తుంటే ఇక మనసులో ఉద్వేగం ఆపుకోలేక అడిగింది రాజేశ్వరి, "పద్మగారికి ఆపరేషన్ అయిందా? ఎలా ఉంది?" అని.

"అంతా అయిపోయింది. నన్ను ఒంటరివాడినిచేసి తనదారిన తను వెళ్లిపోయింది." అంతవరకు నిగ్రహించుకున్న వస్తున్న దుఃఖం కట్టలుతెంచుకుని ప్రవహించే నదివెల్లువలాఉంది అతని దుఃఖోద్వేగం చూస్తుంటే.

మగవాడు అంత హృదయవిదారకంగా ఏడ్వడం ఎవరూ చూసిఉండరు. అందరికీ కళ్ళమ్మట నీళ్లు గిర్రున తిరిగాయి. 'అయ్యో, ఎంతపని అయింది! ఈ మూన్నాళ్ల ముచ్చట బ్రతుకు కోసమేనా నిన్నంత అపురూపంగా సృష్టించాడు ఆ భగవంతుడు!" అంతా నిశ్శబ్దంగా రోదిస్తూ బాధపడసాగారు. కాని రాజేశ్వరికి మిన్ను విరిగి మీద పడినట్లే అయింది.

"అయ్యో, భగవంతుడా!" ఏడుస్తూ మంచంమీద పడిపోయింది. పద్మ నవ్వుముఖం, ఆ చిలిపి మాటలు కనిపిస్తూ, వినిపిస్తూనే ఉన్నవి రాజేశ్వరికి.

"నా కప్పుడే చచ్చిపోవాలని లేదండి!" "భగవంతుడు ఎంత నిర్దయుడో? బాగాలనుకున్న తనప్రయత్నాన్ని విఫ్లం చేశాడు. బ్రతుకు గురించి ఆశగా బంగారు కలలుకనే ఆమెను పొట్టన పెట్టుకున్నాడు. పద్మను తలుచుకుని కుమిలిపోతున్నది రాజేశ్వరి.

"ఊరుకో, బాబూ. బాధపడం, బ్రతకడం మనచేతుల్లో పనా? ఆ దైవం ఇచ్చాడు. మళ్ళీ ఆ దైవమే పిలుచుకుపోయాడు. ఎప్పుడో ఒకప్పుడు. మనం అంతా అక్కడకు వెళ్ళవలసినవాళ్ళమే. కాస్త వెనకా ముందూ...అంతే...ఎంతో జీవితాన్ని అనుభవించిన రాజేశ్వరి తల్లి అతన్ని ఊరడిస్తూ ఓదార్పు వాక్యాలు వల్లించింది. ఆ మాటలు విన్న రాజేశ్వరికి విరక్తిగా నవ్వుకుంది. తన ప్రయత్నమే ఫలిస్తే అమ్మని నలుగురూ అలా ఊరడించే స్థితిలో ఉండేది. కాని అదృష్టం తారుమారయింది. తనస్థితి మరొకరికి వచ్చినందుకు మనసులో సంతోషిస్తూ లోకాచార ప్రకారం వల్లవేసే పదాలవి. "అమ్మ ఎంత తేలిగ్గా అనగలిగింది?" దుఃఖంతో విపరీతాలవుతూ బాధగా అనుకుంది రాజేశ్వరి, శూన్యంగా మిగిలిపోయిన ఆరవ నెంబర్ బెడ్‌ని దీనంగా చూస్తూ.

"నాఅదృష్టం వక్రించింది. నా నెంబర్ మారిపోయింది." భయంగా, బరువుగా బాధగా గొణుక్కుంది. ఆరవ నెంబర్ బెడ్.

దానివైపు సానుభూతిగా చూసిన నెంబర్ ఏడు బెడ్ నిశ్శబ్దంగా రెండు కన్నీటి బిందువులను రాల్చింది, "నృష్టిలో ఏ దీ శాశ్వతం కాదు. బుద్ధుడప్రాయమైన మానవ దేహమూ అంతే అనే వేదాన్ని నెమరుకి తెచ్చుకుంటూ.

"సర్వేజనాః సుఖినో భవంతు"

(అంటూ ఛాయదగ్గరకు వస్తాడు)

రవి:- గోవిందరావుగారూ...! నాసీతపై చేయివేశారా...

గోవిందు:- నవ్వుతూ...సీ...సీత...! రవీ. నా సీత...నా సీత...అని వాపోవుతున్నావు! నీవు గాఢంగా ప్రేమిస్తున్న ఈ సీత ఈ రంగారావుకు హైదరాబాద్‌లోనే అమ్మేశు పోయిందట!! మిమ్మల్నిద్దర్నీ ఒకరికి తెలియకుండా మోసకొట్టి...

రవి:- షటప్...!! సీత ఎవరోలెయిసా? నా చెల్లెలు...

గోవిందు:- చెల్లెలా...చెరెకిబ్బాంబిదా?

రవి:- హైదరాబాదులో నేను చదువుకొనే రోజుల్లో, యశోదమ్మగారి ఇంటి పక్కనే వుండేవాడిని...! ఆ చల్లనితల్లి, కన్నతల్లిని మరిపించేటు చూసింది. సీత తనలాగే, మురికి కూపంలాంటిదని, ఆమె ఆహారాత్రులు అలమటించింది...!! చివరిక్షణాల్లో, సీతను కనురెప్పల తోబుట్టువులా కాపాడుతానని, ఆ తల్లి చేతిలో చేయివేసి చెప్పాను... ఆ దినం సీతను ఇక్కడ చూడగానే, నా గుండె పెయి ముక్కలైంది. కానీ మొన్నేనే, సీత నన్ను కలుసుకొని, రంగారావు ఎవరో, చెప్పింది...!!!...

రంగా:- (పైలుచుచూశి, మానివేస్తూ) థాంక్‌యు రవి సీత నీవెవరో మొదటిరోజే చెప్పింది...!!! మీ అనురాగం, అనుబంధం నాకు తెలుసు...!!!...

అంటూ పైలు టేబుల్‌పైపెట్టి, రవి దగ్గరకు వచ్చి.)

రంగా:- ఉద్యోగ ధర్మంలో, ఎవరికి తల జగ్గని, నీలాంటి యువకుల దేశానికి నేను ఎంతో అవసరం!!! నేటి మన ప్రభుత్వం ఎన్నో ఆదర్శాలతో ముందడుగు వేయబోతున్నది. కానీసంపెంగ పొదల్లాంటి ఆ ప్రభుత్వం చెనుక. ఇలాంటి పన్నగాలు చేరుకొనిపోయివున్నాయి...!వాటిని,తుంచి పెట్టడానికి నీలాంటి, ఉద్యోగసులు ముందుకు రావాలి...

(సమయం కోసం, వేచివున్న గోవిందరావు టేబిల్‌పైనున్న పైలును, నోట్లనూట్ కేస్‌ను తీసుకొని మరోచేత్తో రివాల్వర్‌ను చూపిస్తూ.

గోవిందు:- రంగారావ్! రివాల్వర్ తీయకు తీసేలోగా, గుండు నీ గుండెల్లో దూసుకుపోతుంది...! ఊ! అడ్డుతొలగండి! ఊ! రవి అనవసరంగా ఆవేశపడకు...! ఊ...అడ్డు తొలగండి.

[అంటూ రివాల్వర్‌చూపిస్తూ, గమ్మం దగ్గరకు వస్తాడు.]

[చిన్నా వచ్చి. గమ్మందగ్గర, అడ్డుగా నిల్చొని]

చిన్నా:- ఎక్కడకు అన్నయ్యా?

గోవిందు:- ఊ... అడ్డు తొలగు...! (అంటు రివాల్వర్‌తో గడ్డిస్తాడు)

చిన్నా:- అమ్మో...!!!...రివాల్వర్. మైకు వుండవలసిన ఆ చేతిలో రివాల్వర్ ఏవిట అన్నయ్యా...!! అందులో ప్రజాబంధు గోవిందరావుగారిచేతిలో రివాల్వరా? చ్...చ్...!!

గోవిందు:- చిన్నా...!...ఊ...అడ్డు తొలగు...!! ఈ క్షణంలో ఎవరు అడ్డు పడినా, వచ్చిగా రాల్చిపారేస్తాను...! ఊ. రవి నిన్నే, అడుగుముంగురువేశావా... చిన్నా...అక్కులే...!! నరే...!! నీ ఖర్మ (అంటూ రివాల్వర్ పేలుస్తారు)...రివాల్వర్ చేరిపడు).

చిన్నా:- (టేబులోనుంచి, గుండ్లనురీసి చూపిస్తూ)... గుండ్లు ఇక్కడ వున్నాయి!

గోవిందు:- ఆ...

చిన్నా:- రివాల్వర్ చూపించి, పమ్మన్ని నలుగురిని బెదరించి పారిపోగలవు...! లిఖార్డులనుకాల్చి, ప్రభుత్వం చన్ను కత్తగలవు! కానీ... పసుపుచేతుల్లో తప్పించుకోలేవు...!... గమ్మందాటావా ప్రజలు నీకోసం రాచుకున్నారు...!వెళ్లి చూస్తారా!!!

గోవిందు:- చూస్తా...!! ఇంకలిలో ఈ రథ హ్యూత్రిలేదు...! దేశంలో దీనికి మించిన రథాలు, పతిక్షణంజరుగుతున్నాయి...!! అల్‌రైట్ (చేతులు బాచురూ)...! యువెన్ రూ వాట్‌యుసైర్.

అయిపోయింది.

"ఈ నాటకాన్ని సీరియల్‌గా ఆకాశవాణి, హైదరాబాద్ ద్వారా, పలువురి మన్ననలు పొందేట్లు, సమర్పించిన పి. యం. జి. ఆఫీసు కల్చరల్ ఆఫీసియేషన్ హైదరాబాద్, వారికి, దానికి తగిన అవకాశం కల్పించిన ఆకాశవాణి యువవాణి నిర్వాహకులకు, కృతజ్ఞతలతో.....

రచయిత

సి.వి.ఆర్. రెడ్డి

విజయవాడకు చెందిన 12 ఏండ్ల మాస్టర్ రాములు ఇలా అంటున్నాడు...

"10 రూపాయలతో నేను కిడ్డీ బ్యాంక్ బాతాడు తెరిచినప్పుడు, ఆంధ్ర బ్యాంకు నాకొక కిడ్డీ బ్యాంక్ బొమ్మనిచ్చింది."

"నా దగ్గిర చిల్లర డబ్బులేవుంటా వుంటే అందులో వేస్తాను — ప్రతి రోజు. అది నిండిపోయినప్పుడు ఆంధ్ర బ్యాంకు ఆ మొత్తం డబ్బుడు నా ఖాతాలో జమచేస్తుంది. నా డబ్బుమీద వడ్డీ కూడా చెల్లించింది."

"పొదుపు చేయడమంటే అదో సరదా! ఆంధ్ర బ్యాంకులో 60,000 మంది పిల్లలకు స్వంత కిడ్డీ బ్యాంక్ ఖాతాలున్నాయట."

"మీకు దూరం ఎందుకు వుండకూడదు? మీ నాన్నగారితో మాట్లాడి, మీకు దగ్గరలో వున్న ఆంధ్ర బ్యాంకు బ్రాంచికి ఈ రోజే వెళ్లండి."

ది ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్

ప్రధాన కార్యాలయం: సుల్తాన్ బజార్, హైదరాబాద్.

కె. గోపాలరావు, చైర్మన్

ఎమ్. వి. సుబ్బారావు, జనరల్ మేనేజర్

జాతి సేవలో వున్న జాతీయం చేయబడని బ్యాంకు.

నాస్వంత కిడ్డీ బ్యాంక్ ఖాతాలో నాకు రు.739.50 వున్నాయి



ఆరోగ్య, అనారోగ్య పరిస్థితులలో లోధ్ర

మహిళలు ఆధారపడునది.

ఆరోగ్య సౌభాగ్యములకు 70 సంవత్సరముల పైగా ప్రసిద్ధినొందినది.

కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14.

ఏజెంట్లు: సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్) విజయవాడ-పరేంద్రరావు-మధురం-వెంకటాద్రి

FDS/AB-18271E



అత్యధిక వెల 75 పైసలకు 10, 15 పైసలకు 2, సైనిక పన్నులను అనుసరించి

ఇండియా టొబాకో కంపెనీ లిమిటెడ్ వారి శ్రేష్ఠమైన తయా